పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి । చిత్తూరు । వై.ఎస్.ఆర్. కడప

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మనం స్మరించుకోవాలి : " ఎమ్మెల్యే నెలవల. విజయశ్రీ "

**నాయుడుపేట, పెన్ పవర్, ఆగష్టు 14** నేడు మనం ప్రజాస్వామ్య దేశంలో స్వేచ్ఛ స్వతంత్ర పౌరులుగా జీవించడానికి కారణభూతులైన స్వాతంత్ర సమరయోధుల పోరాట, త్యాగాలను మనం స్మరించుకోవాలి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల. విజయశ్రీ అన్నారు. శనివారం జరుపు కోనున్న 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం నాయుడుపేట పురవీధుల్లో భారీ త్రివర్ణ పతాకంతో గాంధీ మందిరం నుండి, అంబేద్కర్ సర్కిల్ వరకు తిరంగ్ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొని దేశభక్తి గేయాలను ఆలపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థులు, యువత చేతుల్లో ఉందని పేర్కొన్నారు. దేశభక్తి, క్రమశిక్షణ సామాజిక బాధ్యతతో దేశ అభివృద్ధిలో చులకన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటి పై జాతీయ జెండా రెపరెపలాడాలని, మన దేశ జెండా స్వాతంత్రానికి, ఐక్యత, సార్బా బహుమతి వానికి ప్రతీకాని పేర్కొన్నారు. స్వాతంత్ర పోరాటంలో అమరులైన మన పూర్వీకుల త్యాగాలను మనం గుర్తు చేసుకోవాలని తెలిపారు. ఈ



కార్యక్రమంలో పార్టీ ఇంచార్జి నెలవల.సుబ్రహ్మణ్యం, ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, పార్టీ అధ్యక్షులు786 రఫీ, టిడిపి పాలకూర మండల అధ్యక్షులుసంచి.కృష్ణయ్య, పార్టీ నాయకులు, జనసేన వీర మహిళలు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# ఏకొల్లు లో 2ఏళ్ల అభివృద్ధి- సంక్షేమం లో గడపగడపకు కరపత్రాలు పంపిణీ



**దొరవారిసత్రం,పెన్ పవర్, ఆగష్టు 14 :** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రచార కార్యక్రమమైన రెండేళ్ల అభివృద్ధి – సంక్షేమం అనే కార్యక్రమం ఎమ్మెల్యే నెలవల. విజయశ్రీ ఆదేశాలతో ముమ్మ రంగా సాగుతుంది. ఈ క్రమంలోనే దొరవారి సత్రం మండల పరిధిలోని ఏకొల్లు గ్రామంలో శుక్రవారం ఆ గ్రామ నాయకులు ఈ కార్యక్రమాన్ని తలపెట్టారు. నెల బల్లి సొసైటీ ప్రెసిడెంట్ ముప్పాళ్ళ శ్రీహరి రెడ్డి, మాజీ ఎంపీటీసీ బందిలి ఉదయ్ కుమార్, యాగాని ఆదిమని దళితవాడ, గిరిజన కాలనీలో గడప గడపకు పర్యటించి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం కరపత్రాలను అందిస్తూ ప్రచారం చేశారు. రాబోవు మూడేళ్లలో గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులతో పాటు, పేదవాడికి అవసరమైన ఆర్థికపరమైన పథకాలను పూర్తి చేయడం జరుగుతుందని వివరించారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థులు గెలుపుకు మీ సహాయ సహకారాలు కావాలని కూడా కోరారు. కార్యక్రమంలోనెలబల్లి సొసైటీ ప్రెసిడెంట్ శ్రీహరి రెడ్డి, మాజీ ఎంపిటిసి బదిలి.ఉదయ్ కుమార్, ఆదిమని తదితరులు పాల్గొన్నారు.

# నవజీవన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హెచ్ఐవి,ఎయిడ్స్ పై అవగాహన




**సూళ్లూరుపేట, పెన్ పవర్, ఆగష్టు 14 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ దిశా విభాగం సహకారంతో శుక్రవారం నవజీవన్ ఆర్గనైజేషన్–సి.సి–పి.యు ప్రాజెక్టు ఆధ్వర్యంలో సూళ్లూరుపేట పట్టణంలోని ప్రతిభా జూనియర్ కళాశాలలో "ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్" కార్యక్రమం ద్వారా హెచ్ఐవి,ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ కె.బాలాజి మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు,ఎలా వ్యాపించదు,లక్షణాలు,అవి రాకుండా ఉండాలంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధిగ్రస్తులు పట్ల వివక్షత, చిన్న చూపు లేకుండా ఎలాగ సమాజంలో కలిసి జీవించాలి,సుఖ వ్యాధులు,చికిత్స,డ్రగ్స్ వాడకం వలన కలిగే ఇబ్బందులు, కండోమ్ ఉపయోగం తదితర విషయాలు వివరించారు., హెచ్ఐవి,ఎయిడ్స్ యాక్ట్ 2017, ఏ.ఆర్.టి మందులు,ఎ.పి.శాక్స్ యాప్,క్యు.ఆర్ కోడ్,సెల్ఫ్ రిస్క్ అసెస్ మెంట్,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ జె.విజయబాబు రెడ్డి,లెక్చరర్ ఎ. సుధాకర్,ఓ.ఆర్.డబ్ల్యూ లు కె. మంజుల,టి.నందిని,పి.ఇ లు విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం ఆర్.టి.సి.బస్టాండ్ ప్రాంతం లో హెచ్ఐవి,ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

# ఆటో డ్రైవర్లకు ఇంటి స్థలాలు,ఆటో స్టాండ్లు ఏర్పాటు చేయాలి : సిఐటియు.

**నాయుడుపేట, పెన్ పవర్, ఆగష్టు 14 :** ఆటో డ్రైవర్లకు ఇంటి స్థలాలతో పాటు ఆటో స్టాండ్లు ఏర్పాటు చేయాలని సిఐటియు ఆటో యూనియన్ జిల్లా కమిటి సభ్యులు సతీష్ మస్తాన్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఓజిలి మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద ఓజిలి ఆటో డ్రైవర్లు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు సతీష్ మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ ఆటో యూనియన్ సిఐటియు అనుబంధ ఉన్న ఆటో డ్రైవర్లు క్రమశిక్షణ కలిగి ఉంటారని తెలిపారు.ఈ యూనియన్ లో ఉన్న డ్రైవర్లు మద్యం సేవించి ఆటో తోలకూడదని యూనిఫామ్ లైసెన్సు రూటు పరిమిషన్లు చట్టపరమైన కాగితాలు కలిగి ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు శివకవి ముకుంద మాట్లాడుతూ కష్టాలన్నీ ఆటో కార్మికులకే ఉన్నాయని అన్నారు. పెద్ద చదువులు చదివి ఉద్యోగాలు లేక పట్టకూటి కోసం ఆటో తోలుతున్నారని తెలిపారు.అలాంటి కార్మికులపై ఏ ప్రభుత్వానికి దయా జాలి లేదన్నారు.ఏ ప్రభుత్వం అధికారానికి వచ్చిన భూస్వాములకు, పెట్టుబడుదారులకు అనుకూలంగా ఉంటున్నాయని ఆరోపించారు.ఫ్రీ బస్సులు ఏర్పాటు చేసిన తర్వాత ఆటో కార్మికుల కుటుంబాలు జీవనం సాగటం కష్టతరంగా మారిందని తెలిపారు.ఆటో నిలుపుకోవడానికి



స్టాండ్ లేక ఇల్లు లేక ఉన్న చిన్నపాటి ఇంటిలో ఎక్కువమంది నివాసం ఉంటున్నారని అన్నారు.సాగు భూములు లేక అనేక కష్టాలతో సతమతం అవుతున్నారని వెంటనే ఆటో కార్మికులకు ఈ ప్రభుత్వ అధికారులు స్పందించి ఆటో స్టాండ్లు,ఇంటి స్థలాలు, సాగు భూములు ఏర్పాటు చేయాలన్నారు.లేనపక్షంలో పోరాటాలు చేపడుతామన్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ ఏర్పాటు చేశారు.ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులుగా విష్ణు,నజీర్ ట్రెజరర్ ప్రసాదు,మహమ్మద్ సహాయ కార్యదర్శి మస్తాన్,షేక్ జానీ,ఉపాధ్యక్షులు అయ్యప్ప, వెంకటేశ్వర్లు,సభ్యులు వేణు, బాబు,తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు



**బాపట్ల:( పెన్ పవర్ ), ఆగష్టు14** బాపట్ల జిల్లాలో కర్లపాలెం మండలంలోని ఎం.వి. రాజుపాలెం హైస్కూల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి అద్దూరి శ్రీనివాసరావు ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో పద్మావతి, ఎంఈవోలు మనోరంజని, విజయశ్రీ, ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్‌రెడ్డి తదితరులు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని కోరారు. పాఠశాల ప్రాంగణాల్లో పచ్చదనం పెంపొందించడం ద్వారా విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించవచ్చని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ నేతలు



**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 14 :** పెళ్ళకూరు మండలం శిరసనంబేడు గ్రామానికి చెందిన పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ టీడీపీ లో చేరిన వైసీపీ నేతలకు తెలుగుదేశం పార్టీ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పెళ్ళకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య ప్రోత్సాహంతో శిరసనంబేడు గ్రామానికి చెందిన సన్నారెడ్డి రామ్మోహన్ రెడ్డి,గుండాల సురేష్ యాదవ్,గడ్డం పోలిరెడ్డి, కొండూరు సుబ్బయ్య, కొత్తగుంట పార్థసారథి, వేలూరు బాలయ్య తోపాటు మరో 50 మంది వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కండవా కప్పుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల తోపాటు టీడీపీ ప్రజా సంక్షేమ విధానాల పట్ల ఆకర్షితులైన వైసిపి నేతలు టిడిపిలో చేరడం అభినందనీయం అన్నారు. పెళ్ళకూరు మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా పార్టీ బలోపేతానికి పనిచేసి,రానున్న స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఉర్దూ పాఠశాలకి 20 లక్షలు విలువైన స్థలము విరాళం : వేమిరెడ్డి దంపతులు

**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఆగష్టు 14 :** బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని ఖాజానగర్ ఉర్దూ పాఠశాలకి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దాతృత్వం చాటుకున్నారు.సుమారు 20 లక్షలు విలువైన 16 అంకణముల స్థలము కొనుగోలు చేసి పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల వద్ద వైస్ చైర్మన్ నస్రిన్, కౌన్సిలర్ రహమత్, మైనార్టీ టిడిపి నాయకులు, పాఠశాల విద్యార్థులు వేమిరెడ్డి దంపతుల చిత్రపటానికి పాలభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ.. 1975 సంవత్సరంలో ఉర్దూ పాఠశాల ఏర్పాటు చేశారన్నారు. ఎంతోమంది బాలబాలికలు పాఠశాలలో ఎనిమిదో తరగతి వరకు చదువుకుంటున్నారని చెప్పారు. పదో తరగతి వరకు పాఠశాలలో లేకపోవడం వల్ల మైనార్టీ బాలికలు చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని ఈ విషయాన్ని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి




తీసుకెళ్లామన్నారు. బుచ్చి ఇన్చార్జ్ కోడూరు కమలాకర్ రెడ్డి ప్రోత్సాహంతో వేమిరెడ్డి దంపతుల సహకారంతో సుమారు 20 లక్షల విలువైన 16 అంకణమును స్థలాన్ని పాఠశాలకు అందించారన్నారు. వచ్చే విద్య సంవత్సరానికి పాఠశాలను పదో తరగతి వరకు అప్డేట్ చేయబోతున్నారని తెలిపారు. ఆ స్థలంలో అదనపు తరగతి గదులతో పాటు ఆటస్థలం కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గత సంవత్సరంలో ఉర్దూ పాఠశాలలో ఉన్న ఆరు ఏడు తరగతులను హైస్కూల్లో విలీనం చేయడానికి ఉత్తర్వులు వస్తే ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దాన్ని రద్దు చేయించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రవి శంకర్, మాజీ ఎంపీటీసీ పర్వీన్, టిడిపి నాయకులు మహబూబ్ బాషా,అక్తర్,సుభాహాని, ముక్తియార్, ఫిరోజ్, ఉస్మాన్, రహమత్, షఫీ ఆబిద్, పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి శ్రావణ శుక్రవారం లక్ష కుంకు మార్చన



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఆగష్టు 14 :** శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం, బుచ్చిరెడ్డిపాలెం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మొదటి శ్రావణ శుక్రవారం పర్వదినం పురస్కరించుకొని దేవస్థానం నందు ముత్తైదువులుచే సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించుట జరిగినది. దేవస్థానం అలంకార మండపం నందు శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేసి ఆలయ అర్చకులు, వేద పండితులు లక్ష కుంకుమార్చన కార్యక్రమం అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి దేవస్థాన సహాయ కమిషనర్ కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి ధర్మకర్త మండలి సభ్యులు భక్తులు సౌకర్యార్థం త్రాగునీరు, ఉచిత ప్రసాదములు, క్యూ లైన్, ఉచిత అన్నదానం తదితర ఏర్పాట్లు పర్యవేక్షించారు. శుక్రవారం సందర్భముగా ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకము సాయంత్రం శ్రీ కామాక్షితాయి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, పల్లకి సేవ నిర్వహించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా నెల్లూరు రీజినల్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. రాత్రి శ్రీ స్వామి అమ్మవార్లు వెండి నంది వాహనం పై గ్రామోత్సవం లో భక్తులు దర్శించుకున్నారు. శ్రీవారి సేవ సమితి, నెల్లూరు వారు స్వచ్ఛందంగా భక్తులకు సేవలు అందించారు. తిరుమూరు అశోక్ రెడ్డి చైర్మన్ ధర్మకర్త మండల సభ్యులు అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి సహాయ కమీషనరు కార్యనిర్వహణాధికారి


# ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




**కోవూరు పెన్ పవర్ ఆగష్టు 14 :** కోవూరు నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. శుక్రవారం నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి, నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే వివరించి వినతిపత్రాలను సమర్పించారు. ప్రతి వినతిని ఓపికగా విన్న ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను వినడం మాత్రమే కాకుండా, వాటి పరిష్కారం కోసం అధికార యంత్రాంగంతో సమన్వయం చేస్తూ ముందుకు సాగుతామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు రక్షణ లేదు.. శిల్పారెడ్డి




**ఆత్మకూరు పెన్ పవర్ ఆగష్టు 14 :** సోషల్ మీడియా యాక్టివిస్ట్ శిల్పారెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలో మహిళలు, యువకులతో కలిసి క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఇటీవల కారుతో ఢీకొట్టిన ఘటనలో మృతి చెందిన డాక్టర్ ప్రియాంకకు నివాళులు అర్పిస్తూ ఈ ఘటనకు బాధ్యులను కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ నుంచి ఆర్టీసీ డిపో వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి, మహిళల భద్రత కోసం నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శిల్పారెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రంలో మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ఒక డాక్టర్‌గా ఉన్న ప్రియాంక విషయంలో జరిగిన ఘటన అత్యంత బాధాకరమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మహిళల భద్రత కోసం శిల్పారెడ్డి చేస్తున్న ఈ పోరాటానికి ఆత్మకూరు మహిళలు, యువత పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు

# మువ్వన్నెల మయమైన బుచ్చి.. ఘనంగా తిరంగా యాత్ర

హాజరైన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఆగష్టు 14 :** హర్ ఘర్ తిరంగా వారోత్సవాల్లో భాగంగా బుచ్చిరెడ్డిపాళెంలో చేపట్టిన తిరంగా యాత్రలో కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భావి భారత పౌరులు, దేశ భవిష్యత్తు అయిన విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. విద్యార్థులు దేశభక్తిని మనసులో ఉంచుకుని, మంచి లక్ష్యాన్ని ముందుంచుకుని కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. తల్లిదండ్రులను, దేశాన్ని మరచిపోని వారు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని చెప్పారు. దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తిని తీసుకుని, విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు.

# చేసిన అభివృద్ధి, పంచిన సంక్షేమం చూసి కూటమి అభ్యర్థులను గెలిపించాలి

**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**బుచ్చిరెడ్డిపాళెం 11వ వార్డులో 'రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచారం**

**40 ఏళ్లుగా నోచుకోని సీసీ డ్రెయిన్లు, కల్వర్టు పూర్తి**

**వార్డులో రెండేళ్లలో రూ.76.59 లక్షల అభివృద్ధి, సంక్షేమ పనులు**



**బుచ్చిరెడ్డిపాళెం పెన్ పవర్ ఆగస్టు 14:** చేసిన అభివృద్ధి, పంచిన సంక్షేమం చూసి స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం బుచ్చిరెడ్డిపాళెం 11వ వార్డులో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానికుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ముందుగా రూ.50 లక్షల నూడా నిధులతో గుడిపల్లి కాలువ సీసీ డ్రెయిన్లు, కల్వర్టు ప్రారంభించారు. ఎన్నికల ముందు ప్రజల ముందుకు వచ్చి చాలా హామీలు ఇచ్చామని, ప్రజలు కూడా తన దృష్టికి ఎన్నో సమస్యలు తీసుకొచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. తాను ఇచ్చిన మాటపై నమ్మకంతో ఎప్పుడూ లేని విధంగా భారీ మెజారిటీతో గెలిపించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు.

**99 శాతం హామీల అమలు.. అన్ని వర్గాలకు సంక్షేమం:** చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం వైపు నడిపిస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాల విషయంలో దాదాపు 99 శాతం హామీలను అమలు చేశామని చెప్పారు. పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచామని, చెప్పినట్లుగానే కుటుంబంలో చదువుకునే ప్రతి బిడ్డకు తల్లికి వందనం కింద రూ.15 వేలు అందించామని తెలిపారు. స్త్రీ శక్తి కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, దీపం–2 కింద మూడు ఉచిత సిలిండర్లు, రైతుల కోసం అన్నదాత సుఖీభవ, ఆటో డ్రైవర్ల కోసం ఆటో సేవలో, మత్స్యకారుల కోసం మత్స్యకారుల సేవలో పథకాలను అమలు చేశామని చెప్పారు. పేదల ఆకలి తీర్చేలా కోవూరులో రూ.5కే భోజనం అందించే అన్నా క్యాంటీన్ ప్రారంభించామని, బుచ్చిరెడ్డిపాళెంలో కూడా క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కోరినట్లు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి గారు ఇచ్చిన పిలుపుతో పి4 కార్యక్రమం కింద బుచ్చిరెడ్డిపాళెం మార్కెట్‌ను కూడా అభివృద్ధి చేసుకున్నామని చెప్పారు.

**బుచ్చిరెడ్డిపాళెం అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం:** బుచ్చిరెడ్డిపాళెంలోని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపట్టామని ప్రశాంతి రెడ్డి తెలిపారు. 40 ఏళ్లుగా నోచుకోని సీసీ డ్రెయిన్లు, కల్వర్టును అత్యవసరంగా పూర్తి చేసి ఈ రోజు ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ఇప్పుడు ప్రజలు అడిగిన ఈ రోడ్డుకు కూడా ప్రతిపాదనలు పంపామని, త్వరలో ఇది కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

గత ప్రభుత్వంలో పునాదులకే పరిమితమైన మున్సిపల్ ఆఫీసుని రెండేళ్లలో పూర్తి చేశామని ఎమ్మెల్యే గారు తెలిపారు. రేపు మంత్రి నారాయణ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా నూతన మున్సిపల్ కార్యాలయాన్ని ప్రారంభించుకోబోతున్నామని చెప్పారు. దీంతో పాటు బుచ్చిరెడ్డిపాళెంకు మల్దేవి బ్రిడ్జి, అగ్నిమాపక కేంద్రం అందించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీని సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేశామని, అన్ని రకాల మౌలిక వసతులు కల్పించుకుంటున్నామని చెప్పారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సహకారంతో రూ.43 కోట్లతో బుచ్చి--ఊటుకూరు రోడ్డు మంజూరైందని, అలాగే రూ.14 కోట్లతో ఎన్ హెచ్ -67 అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు.

**మున్సిపాలిటీ పరిధిలో రూ.63.70 లక్షల అభివృద్ధి పనులు:** మున్సిపాలిటీ పరిధిలో మొత్తం రూ.63.70 లక్షల విలువైన అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో రూ.6 లక్షల నూడా నిధులతో సీసీ డ్రెయిన్లు, రూ.4 లక్షలతో సీసీ రోడ్డు ఉన్నాయని చెప్పారు. ఈ రోజు రూ.50 లక్షల నూడా నిధులతో పూర్తి చేసిన గుడిపల్లి కాలువ సీసీ డ్రెయిన్లు ప్రారంభించుకున్నామని తెలిపారు. రూ.3.70 లక్షలతో సిండికేట్ బ్యాంక్ వీధిలో తాగునీటి పైపులైన్లు ఏర్పాటు చేశామని, ఆర్‌డబ్ల్యూఎస్ కింద రూ.2.50 లక్షల ఎంపీల్యాడ్స్ తో పుట్ట వీధిలో కొత్త బోరు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. హౌసింగ్ పరిధిలో సొంత ఇళ్ల స్థలాలు ఉన్న 285 మందికి ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, అందరికీ చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా 5 కుటుంబాల వైద్య అవసరాలకు రూ.10.39 లక్షల విలువైన చెక్కులు అందించామని చెప్పారు. ఈ వార్డులో రెండేళ్లలో జరిగిన మొత్తం అభివృద్ధి, సంక్షేమ పనుల విలువ రూ.76.59 లక్షలు అని వివరించారు. స్థానిక యువత కోసం ఇఫ్కో కిసాన్ సెజ్ లో భారీ పరిశ్రమలు రాబోతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. దీంతో మన పిల్లలకు స్థానికంగానే ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు.

**స్థానిక ఎన్నికల్లో కూటమిని గెలిపించాలి:** 'మేం చేసిన అభివృద్ధి, పంచిన సంక్షేమం చూసి స్థానిక ఎన్నికల్లో గెలిపించాలి. బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ చైర్మన్‌ను కూటమికి అందిస్తారని భావిస్తున్నాను. ఎమ్మెల్యేగా న్యాయం చేశానని ప్రజలు భావిస్తే స్థానిక ఎన్నికల్లో బుచ్చిరెడ్డిపాళెంలో అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి కానుకగా ఇవ్వాలి. కూటమి నాయకులు విభేదాలు, మనస్పర్థలు పక్కన పెట్టి కూటమి ప్రభుత్వం కోసం పనిచేయాలి. ఎవరికైనా ఏ సమస్య ఉన్నా, ఏ నాయకులు స్పందించకపోయినా నన్ను సంప్రదించండి.' అని ప్రశాంతి రెడ్డి సూచించారు.

## టి.ఎం.రావు ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 14:** భట్టిప్రోలు మండలం తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇరువురు జిల్లాస్థాయి ఆటలకు ఒకరు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు చేబ్రోలు శ్రీనివాసరావు తెలిపారు. అండర్ 17కు కాజీపాలెంలో జరిగిన కబడ్డీ పోటీలలో ఆదిన వేణుగోపాలకృష్ణ బాపట్ల జిల్లాకు ఎంపికైనట్లుగాను జె.పొంగులూరులో జరిగిన అండర్ 17 ఖో ఖో పోటీల్లో సిహెచ్ కౌశిక్ బాపట్ల జిల్లాకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా ఈనెల 11,12,13 తేదీల్లో తిరుపతిలో జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో రాష్ట్రస్థాయిలో కే.నాగసాయి గెలుపొంది జాతీయస్థాయికి అర్హత పొందినట్లు ఆయన తెలిపారు. నాగ సాయి పాండిచ్చేరిలో జరిగే జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. క్రీడల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల సెక్రటరీ మరియు పాలకవర్గ అధ్యక్షులు పులికొండ మల్లికార్జునరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. కోటేశ్వరమ్మ,బెల్లంకొండ శ్రీనివాసరావు, తదితర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది ఆ విద్యార్థులను అభినందించారు.

## ఐలవరం పాఠశాలలో హర్ ఘర్ తిరంగా వేడుకలు




**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 14:** 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా వేడుకలు ప్రతి ఇంట నిర్వహించాలని భట్టిప్రోలు మండల విద్యాశాఖ అధికారి నీలం దేవరాజు అన్నారు.భట్టిప్రోలు మండలం ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్.సి.సి విద్యార్థులు రూపొందించిన 60 అడుగుల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. జాతీయత భావాన్ని స్నేహ ధర్మాన్ని విద్యార్థులు ఎన్నడు మరువరాదన్నారు. అనంతరం ఐలవరం గ్రామ వీధుల్లో జాతీయ జెండాను చేతభూని డార్లింగ్ నిర్వహించారు.ఈ ర్యాలీలో పాఠశాల ఎన్ సి సి విద్యార్థులతో పాటు అతిధులు మండల పరిషత్ సభ్యులు మురుగుడు శ్రీనివాస రావు, పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ అనగాని ఏడుకొండలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహన్ రావు ఎన్ సి సి రెండవ అధికారి కె. దాదిమ్మ,సిహెచ్ తాండవ కృష్ణ, పడమట బాబు మరియు ఇతర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ రైతులను అంటే చిన్నతనమా??

**నీరు రాక ఏదో ఒక రకంగా పంట వేస్తున్న ఈ క్రాప్ చేయని దుస్థితి**

**పంట వేస్తే చేస్తాం అంటున్న అధికారులు.. వేసిన పంటకు కూడా నమోదు చేయని పరిస్థితి**

**వ్యవసాయం చేయాలా??అధికారులను బ్రతిమిలాడాల అనే ఆవేదన లో రైతన్నలు**

**ఈ క్రాప్ ఇప్పుడు సమయంలో చేయకపోతే పండిన పంట పరిస్థితి ఏమిటి?**

**బాపట్ల:( పెన్ పవర్ ), ఆగస్టు14** బాపట్ల జిల్లాలో కర్లపాలెం మండలంలో రైతన్నలు దేశానికి వెన్నుముక అనేది ఎన్నో జన్మల నుండి వింటున్నాం, చూస్తున్నాం. రైతు పండించే పంట వల్లే కోటీశ్వరుడైన తిని బ్రిటికేది అని అందరికి తెలిసిన విషయమే. గతంలో ప్రభుత్వ పథకాలు, పండించిన పంట అమ్ముకోవాలి అంటే,ఎరువులు కావాలి అన్న ప్రభుత్వ అధికారులు రైతుల పేర్లు నమోదు చేసి వారు కాదు.కానీ ఇప్పటి పరిస్థితి రైతన్నల జుట్టు అధికారుల చేతుల్లోకి వెళ్ళింది అని జరిగే సంఘటనలను బట్టి మనం చూస్తున్నాం. కొన బోతే కొరివి, అమ్మబోతే అడవి అనే చందంగా ఇప్పుడు పరిస్థితి మారింది.కేవలం రైతన్నలు ఆరుకాలం కష్టించి పండించిన పంట కేవలం దళారుల చేతిలో పెట్టె దుష్ట పరిస్థితి నెలకొంది. బయట మాత్రం25 కిలోల బియ్యం1700రూపాయలకు అమ్ముతుంటే75 కిలోల వడ్లు మాత్రం1200నుండి1800 లోపు మాత్రమే ఇస్తూ దళారులు, రైస్ మిల్లర్లు సొమ్ము చేసుసుకుంటున్నారు.ఇప్పటి వర్షాభావ పరిస్థితులు వల్ల నీరు లేక విలవిల లాపుతున్న రైతన్నలకు ప్రభుత్వం అందించే చేయూత ఏమిటి?అసలు ముందుగా రైతన్నలను రైతుల లాగా నోమోదు చేసుకుంటే రైతన్నలకు కొంత ఊరట కలుగుతుంది కదా. ఇలాంటి వాటికి సంబంధించి కనీసం రైతులకు గుర్తింపు ఇవ్వకపోతే పోయిన నష్టానికి రైతన్నలకు చేయూత ఎవరు. అసలు రైతులు నమోదు అంటే ఈ క్రాప్ అని ప్రస్తుత రైతన్నలకు తెలిసింది. అసలు

వ్యవసాయంలోఈ -క్రాప్(వ-ఎతీశీజూ) నమోదు వల్ల రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా పంటను అధికారికంగా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వం అందించే పథకాలు, పరిహారం, బీమా వంటి ప్రయోజనాలు సులభంగా అందే అవకాశం ఉంటుంది.

**ఈ-క్రాప్ వల్ల ప్రధాన ప్రయోజనాలు:** పంటకు అధికారిక గుర్తింపు -- రైతు ఏ భూమిలో ఏ పంట సాగు చేస్తున్నాడో ప్రభుత్వం వద్ద నమోదు అవుతుంది. పంటల బీమా ప్రయోజనం -- ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోతే, అర్హత ఉన్న సందర్భాల్లో పంట బీమా పరిహారం పొందేందుకు ఈ-క్రాప్ నమోదు కీలకంగా ఉంటుంది. పంట నష్టపరిహారం -- వరదలు, తుఫానులు, కరువు, భారీ వర్షాలు తదితర కారణాలతో పంట నష్టపోయినప్పుడు ప్రభుత్వ పరిహారం అందించడంలో ఈ-క్రాప్ సమాచారం ఉపయోగపడుతుంది. ధాన్యం/పంట కొనుగోలు -- ప్రభుత్వం లేదా ప్రభుత్వ ఏజెన్సీలు పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసే సందర్భాల్లో సాగు వివరాలు ఉపయోగపడతాయి. రైతు భరోసా, ఇతర పథకాలు -- పంట సాగు వివరాలను ధృవీకరించడానికి ఈ-క్రాప్ డేటా ఉపయోగపడే అవకాశం ఉంటుంది. ఎరువులు, విత్తనాలు, ఇతర వ్యవసాయ సేవల ప్రణాళిక -- ఏ ప్రాంతంలో ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగవుతుందో ప్రభుత్వానికి స్పష్టమైన సమాచారం లభిస్తుంది. నకిలీ/తప్పుడు క్లెయిమ్‌ల నియంత్రణ -- భూమి, సాగు పంట వివరాలు నమోదు కావడం వల్ల పంట నష్టపరిహారం, బీమా వంటి వాటిలో పారదర్శకత పెరుగుతుంది. పంటల ప్రణాళికకు ఉపయోగకరం -- మండలం, జిల్లా స్థాయిలో పంటల సాగు విస్తీర్ణం తెలుసుకుని వ్యవసాయ శాఖ ముందస్తు ప్రణాళికలు రూపొందించగలదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ క్రాప ప్ చేయాలి అని రైతన్నలు వేడుకొంటున్నారు.

# తెనాలి ట్యాంక్ బండ్ పై లచ్చన్న విగ్రహావిష్కరణ : కేసన శంకర రావు



**బాపట్ల:( పెన్ పవర్) ఆగస్టు14** బాపట్ల పట్టణంలో ఈనెల 16న పలువురు ప్రజాప్రతినిధులచే తెనాలి ట్యాంక్ బండ్ పై స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ జరుగనున్నందున యావన్మంది ప్రజలు హాజరై జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కోరారు. ఈరోజ స్థానిక బాపట్ల జిల్లా కార్యాలయంలో పలువురు బీసీ నాయకులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆ మేరకు పిలుపునిచ్చారు. సాయంత్రం 3 గంటలకు తెనాలి బస్టాండ్ సమీపంలోని జిల్లా గౌడ సంఘం కార్యాలయం నుండి భారీ ర్యాలీ గా ట్యాంక్ బండ్ వరకు జరుగుతుందని,4 గంటలకు సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం–సభ నిర్వహించబడతాయన్నారు. ఇంకా వారు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు–రైతు బాంధవుడు– అణగారిన వర్గాల ఆశాజ్యోతి కీ.శే.డా:సర్దార్ గౌతు లచ్చన్న నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని తెనాలిలో ట్యాంక్ బండపై ఆవిష్కరించుకోవడం సంతోషదాయకమన్నారు. ఉద్యమాల నిప్పు కణిక లచ్చన్న 17 ఏండ్ల ప్రాయంలోనే స్వాతంత్రోద్యమంలో దుమికిన యువకిశోరమన్నారు. 1930లో మహాత్మా గాంధీ పిలుపునందుకొని ఉప్పు సత్యాగ్రహాన్ని,1932లో శాసనోల్లంఘన ఉద్యమం తో పాటు, విదేశీ వస్తు బహిష్కరణ ఉద్యమాలలోనూ, 1942 క్విట్ ఇండియా ఉద్యమాలలోనూ వారు చురుకుగా పాల్గొన్నారన్నారు. హరిజనవాడల్లో హరినామ సంకీర్తనలు పాడిస్తూ,వారికి ఆలయ ప్రవేశం కల్పించి అంటరానితనం నిర్మూలన చేసి చూపించారన్నారు. జై ఆంధ్ర ఉద్యమం చేపట్టి,పరిపాలనా సౌలభ్యం కోసం చిన్న రాష్ట్రాల ఏర్పాటు ఆవశ్యకతను ఆనాడే గుర్తించి పోరాడిన యోధుడు వారన్నారు. బడుగుల ఆరాధ్య దైవం గౌతు లచ్చన్న తన గీత కార్మిక వర్గాల ఐక్యతను చాటుతూ గౌడ జాతి–బీసీ బిడ్డల అభివృద్ధి కోసం వారు ఎనలేని సేవలందించారన్నారు. భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న అన్నారు. వారి సాహసానికి–కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్ బిరుదన్నారు. మహాత్మా గాంధీజీ–నేతాజీ సుభాష్ చంద్రబోస్–వి.వి.గిరి,ఆచార్య రంగా మొదలగు జాతీయ నాయకులతో కలిసి స్వాతంత్ర పోరాటాలలో పాల్గొని, అనేకసార్లు జైలు జీవితం గడిపారన్నారు. ఆ మహనీయుని జయంతి–వర్ధంతులను ప్రభుత్వమే నిర్వహించడం అభినందనీయమని,ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అందుకే బడుగుల ఆరాధ్య దైవమైన డా: సర్దార్ గౌతు లచ్చన్న నిలువెత్తు విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై వారి జయంతి రోజైన ఈ నెల 16న ఆవిష్కరించుకుంటున్నామన్నారు. ముఖ్యంగా గౌడలు,బీసీలు,లచ్చన్న అభిమానులతో పాటు యావన్మంది ప్రజలు హాజరై ముందుగా భారీ ర్యాలీలో పాల్గొని, ఆపై లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శంకరరావు పిలుపునిచ్చారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు మద్దిబోయిన తాతయ్య,రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు గుర్రం ద్వారకా శ్రీను, జిల్లా యువజన అధ్యక్షులు శీలం సాగర్ బాబు,నూర్ భాషా నాగూర్,బి.మానస,ఏ.రోజా,కె.అనిత పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పోలీస్ కవాతు ప్రత్యేకతను చాటాలి : జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్






**బాపట్ల:( పెన్ పవర్), ఆగస్టు14** బాపట్ల లో వేడుకలను తిలకించేందుకు వచ్చే ప్రజలకు, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు అధికారులు కు సూచించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో నిర్వహించే పోలీస్ కవాతును అత్యంత సుందరంగా, శోభాయమానంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, ఐపీఎస్ పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ కవాతు రిహార్సల్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై కవాతు రిహార్సల్‌ను పరిశీలించారు. అనంతరం కవాతు నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందిస్తూ వేడుకల రోజున తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై వారికి దిశానిర్దేశం చేశారు.ఈ రిహార్సల్‌కు ఏఆర్ డీఎస్పీ పి. కృష్ణంరాజు పెరేడ్ కమాండర్‌గా వ్యవహరించి కవాతును నిర్వహించారు. మైదానానికి చేరుకున్న ఎస్పీ ముందుగా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి సాయుధ పోలీసు బలగాల కవాతును నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పెరేడ్‌లో పాల్గొన్న సిబ్బందికి, అధికారులకు కవాతును మరింత మెరుగ్గా నిర్వహించడానికి పలు విలువైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, కవాతు రిహార్సల్ ప్రదర్శన చాలా సుందరంగా జరిగిందని కొనియాడారు.స్వాతంత్ర్య దినోత్సవం నాడు కవాతులో పాల్గొనే ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది వ్యక్తిగత క్రమశిక్షణ పాటిస్తూ, ఐక్యతతో మరింత ఆకట్టుకునేలా ప్రదర్శన ఇవ్వాలని తెలిపారు.పోలీస్ జాగిలాల విన్యాసాలు చాలా బాగున్నాయని,ఇవి ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తాయని పేర్కొన్నారు. అలాగే శకటాలు సరైన వరుస క్రమంలో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి విచ్చేసే అతిథులు,ప్రజాప్రతినిధులు,ప్రజలు, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ తగిన ఏర్పాట్లు చేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. మైదానంలో మరియు పరిసర ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్. సుధాకర్, ఏఆర్ డీఎస్పీ పి. కృష్ణంరాజు, ఎస్.బి. ఇన్స్పెక్టర్ జి. నారాయణ, ఆర్.ఐ.లు షేక్ మౌలుద్దీన్, ప్రదీప్ లు కవాతు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకుహృదయపూర్వక శుభాకాంక్షలు.సిపి రాధాకృష్ణన్



**విజయవాడ, పెన్‌పవర్, ఆగస్ట్ 14 :** దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులందరికీ ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పిద్దాం.నేతాజీ సుభాష్ చంద్రబోస్ నుంచి మహాత్మా గాంధీ వరకు, ఝాన్సీ రాణి లక్ష్మీబాయి నుంచి భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వరకు.. ఎందరో వీరుల త్యాగాల ఫలితమే మనస్వాతంత్ర్యం. అండమాన్‌లోని సెల్యులార్ జైలు నేటికీ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. 1943లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత భూభాగంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ఘట్టం దేశ చరిత్రలో చిరస్మరణీయం.క్విట్ ఇండియా ఉద్యమంతో మహాత్మా గాంధీజీ ఇచ్చిన పిలుపు దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించింది.జాతీయ పతాకాన్ని కాపాడుతూ ప్రాణత్యాగం చేసిన తిరుప్పూర్ కుమారన్, దేశం కోసం చిన్న వయసులోనే ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్, ఖుదీరామ్ బోస్, కనకలతా బారువా వంటి యువ వీరుల త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకం.వీరుల త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే కాదు.. వారు కలలుగన్న బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడమే వారికి మనం అందించే నిజమైన నివాళి.2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణం కోసం ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తిద్దాం.

## గుంటూరు పశ్చిమలో రూ.3 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనఎమ్మెల్యే గళ్లా మాధవి



**గుంటూరు, పెన్‌పవర్, ఆగస్ట్ 14:** 24, 25వ డివిజన్లలో రూ.3 కోట్ల విలువైన రోడ్లు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గళ్లా మాధవి శంకుస్థాపన చేశారు. 25వ డివిజన్ కొత్త కాలనీలో రూ.1.30 కోట్లు, 24వ డివిజన్ శాంతినగర్‌లో రూ.1.70 కోట్లతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిలిచిపోయిన అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వర్షపు నీరు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న బీమా గడువు



**పెడన, పెన్ పవర్, ఆగస్టు 14 :** పెడన మండలంలో పంట బీమా నమోదు గడువు శనివారంతో ముగియనున్నట్లు ఏవో ఎస్. జెన్నీ తెలిపారు. గురువారం నాటికి 3690 మంది రైతులు 2531హెక్టర్లో పంటలకు బీమా చేయగా, ప్రీమియం కింద రూ 52.53 లక్షలు చెల్లించారు. వరి పంటకు రైతులు బీమా నమోదులో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచినట్లు అధికారులు తెలిపారు. రేపటి లోగా మిగిలిన రైతులు పంట బీమా నమోదు చేయించుకోవాలి ఆమె సూచించారు చేయించుకున్నట్లు పేర్కొన్నారు.

## యావత్ జాతికి గర్వకారణమైన చిహ్నం -. జాతీయ పతాకం: ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, పెన్ పవర్, ఆగస్టు 14:** చిలకలూరిపేట : యావత్ జాతికి గర్వకారణమైన చిహ్నం... మన జాతీయపతాకం అని, ఆ మూడు రంగుల జెండాను ఇంటింటా ఎగురవేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. శుక్రవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా చిలకలూరిపేటలో ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక పాత పశువుల సంత వద్ద స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. 100 మీటర్ల జాతీయ పతాకాన్ని విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ సమైక్యత చాటాలన్నారు. దేశ సార్వభౌమత్వం, గౌరవానికి ప్రతీక అయిన జాతీయ జెడాను ఇంటింటిపై ఆవిష్కరించడం ద్వారా అదే స్ఫూర్తిని అందరిలో నింపుకున్నట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల నిర్వాహకులు షరీఫ్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తిరంగా యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్



**పెన్‌పవర్--తాడిగడపమున్సిపాలిటీ ఆగస్టు 14:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పెనమలూరు నియోజకవర్గంలో నిర్వహించిన "హర్ ఘర్ తిరంగా" తిరంగా యాత్ర ఘనంగా జరిగింది. తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్, కూటమి నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కానూరు సనత్‌నగర్ నుంచి గంగూరు వరకు జాతీయ పతాకాలు చేతబట్టి నిర్వహించిన ఈ ర్యాలీలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ స్వయంగా బైక్ నడుపుతూ యువతలో ఉత్సాహాన్ని నింపారు. దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించేలా నిర్వహించిన ఈ యాత్ర ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒక రోజు ముందుగానే తిరంగా యాత్రను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. పెనమలూరు నియోజకవర్గ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్యం కోసం అనేక మంది మహనీయులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, వారి త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం నిలవడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర సమగ్రాభివృద్ధి, పేదరిక నిర్మూలన, సంక్షేమ పథకాల అమలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు కట్టుబడి పనిచేస్తోందన్నారు. పరిశ్రమల స్థాపన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో రాష్ట్రాన్ని, పెనమలూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ స్పష్టం చేశారు.

## ఓటర్ల జాబితా సవరణపై మున్సిపల్ కమిషనర్ కీలక సూచనలు



**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 14 :** చిలకలూరిపేట: పట్టణంలో ఓటర్ల జాబితా సవరణ లో భాగంగా, వివరాల్లో తప్పులు మ్యాపింగ్ సమస్యలు ఉన్న సుమారు 14,000 మందికి మున్సిపాలిటీ తరపున నోటీసులు జారీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు తెలిపారు. ఈ నోటీసులను బీఎల్ఓలు నేరుగా ఓటర్ల ఇళ్లకు వెళ్లి అందజేస్తున్నారని పేర్కొన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు, అందులో సూచించిన నిర్దిష్ట తేదీ మరియు సమయానికి తగిన ఆధారాలతో మున్సిపల్ కార్యాలయానికి వచ్చి తమ ఓటును సరిచేసుకుని పదిలం చేసుకోవాలని సూచించారు. ఒకవేళ సూచించిన తేదీన రాలేకపోతే, వారికి మొత్తం మూడు సార్లు నోటీసులు జారీ చేస్తామని, అప్పటికీ విచారణకు హాజరుకాకపోతే వారి ఓటును శాశ్వతంగా తొలగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సవరణ ప్రక్రియకు సెప్టెంబర్ 20 వరకు సమయం ఉన్నప్పటికీ, ఓటర్లు తమకు నోటీసులో ఇచ్చిన రోజున మాత్రమే తగిన డాక్యుమెంట్లతో కార్యాలయానికి రావాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును కాపాడుకోవాలని ఆయన కోరారు.

# ఆగస్టు 15 ప్రత్యేక కథనం ।

### ప్రత్యేక ప్రతినిధి షేక్. మౌలాలి, చీరాల

## స్వాతంత్ర్య స్ఫూర్తితో చీరాల - పేరాల ఉద్యమం... త్యాగాలే మనకు స్ఫూర్తి



**చీరాల, పెన్ పవర్, ఆగస్ట్ 14 :**
భారతదేశ చరిత్రలో ఆగస్టు 15కు ప్రత్యేక స్థానం ఉంది. ఎన్నో పోరాటాలు, త్యాగాలు, ఉద్యమాల అనంతరం 1947 ఆగస్టు 15న దేశం బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్యం పొందింది. ఈ స్వాతంత్ర్యం వెనుక దేశవ్యాప్తంగా జరిగిన ఉద్యమాలతో పాటు స్థానికంగా ప్రజలు సాగించిన అనేక పోరాటాలు కూడా ఉన్నాయి. అలాంటి చారిత్రక ప్రజా ఉద్యమాల్లో చీరాల--పేరాల ఉద్యమం ప్రత్యేకమైనది.

**పన్నుల భారానికి వ్యతిరేకంగా ఉద్యమం**

బ్రిటిష్ పాలనలో చీరాల, పేరాల ప్రాంత ప్రజలపై విధించిన పన్నుల భారానికి వ్యతిరేకంగా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ సమయంలో ప్రజలను సంఘటితం చేసి బ్రిటిష్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని ముందుకు నడిపించిన ప్రముఖ నాయకుడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య.

**"ఆంధ్రరత్న" దుగ్గిరాల గోపాలకృష్ణయ్య**

దుగ్గిరాల గోపాలకృష్ణయ్య 1889 జూన్ 2న కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలులో జన్మించారు. స్వాతంత్ర్యోద్యమంలో చురుకుగా పాల్గొన్న ఆయన చీరాల--పేరాల ఉద్యమానికి నాయకత్వం వహించి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించారు.


ప్రజలపై విధించిన పన్నులకు వ్యతిరేకంగా ఆయన ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. ఆయన నిస్వార్థ సేవలు, దేశభక్తి, ప్రజా ఉద్యమానికి చేసిన కృషికి గుర్తింపుగా "ఆంధ్రరత్న" అనే బిరుదును పొందారు. చీరాల--పేరాల ఉద్యమం ద్వారా ఆయన పేరు ఆంధ్రదేశ స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది.

**ఊరినే విడిచి వెళ్లిన ప్రజలు**

చీరాల--పేరాల ఉద్యమంలో అత్యంత విశేషమైన అంశం ప్రజలు పెద్ద సంఖ్యలో తమ ఇళ్లను ఖాళీ చేసి ఊరికి వెలుపలికి వెళ్లడం. బ్రిటిష్ ప్రభుత్వ పన్నుల విధానానికి నిరసనగా ప్రజలు తమ నివాసాలను విడిచి రామానగరం ప్రాంతంలో తాత్కాలిక నివాసాలను ఏర్పాటు చేసుకున్నారు.








ఇది సాధారణ నిరసన కాదు. తమ ఇళ్లు, ఆస్తులు, సౌకర్యాలను వదిలి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిలబడిన ప్రజల ధైర్యానికి ఇది నిదర్శనం. సామాన్య ప్రజలు కూడా స్వాతంత్ర్యం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడగలరని చీరాల--పేరాల ఉద్యమం చాటిచెప్పింది.

**ప్రజా ఐక్యతకు ప్రతీక**

చీరాల--పేరాల ఉద్యమం ప్రజా ఐక్యతకు, అహింసా పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచింది. అన్యాయమైన విధానాలను ప్రశ్నించేందుకు ప్రజలు ఏకతాటిపైకి వస్తే ఎలాంటి ఉద్యమాన్నైనా విజయవంతంగా ముందుకు తీసుకెళ్లవచ్చనే స్ఫూర్తిని ఈ పోరాటం అందించింది.



చీరాల నేలపై జరిగిన ఈ చారిత్రక ఉద్యమం నేటి తరానికి కూడా ఒక గొప్ప సందేశాన్ని అందిస్తోంది. అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా నిలబడితే మార్పు సాధ్యమే అన్న విషయాన్ని చరిత్ర నిరూపించింది.

**త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం**

1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, ఆ స్వేచ్ఛ వెనుక ఎన్నో దశాబ్దాల పోరాటం, వేలాది మంది సమరయోధుల త్యాగం దాగి ఉంది. మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు వంటి జాతీయ నాయకులతో పాటు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య వంటి ప్రాంతీయ నాయకులు, వేలాది మంది సామాన్య ప్రజలు స్వాతంత్ర్య ఉద్యమానికి బలమైన పునాది వేశారు.

**నేటి తరానికి స్ఫూర్తి**

స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందడం మాత్రమే కాదు. దేశ సమగ్రత, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వం, బాధ్యతాయుతమైన పౌర జీవనం కూడా స్వాతంత్ర్య స్ఫూర్తిలో భాగమే.

చీరాల--పేరాల ఉద్యమాన్ని, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య వంటి మహనీయుల త్యాగాలను నేటి తరం తెలుసుకోవాలి. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి.

"స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగాల ఫలితం. ఆ త్యాగాల స్ఫూర్తితో దేశం కోసం మన వంతు బాధ్యత నిర్వర్తించడమే వారికి నిజమైన నివాళి."

ఈ ఆగస్టు 15న జాతీయ జెండాను ఎగురవేస్తూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుందాం. చీరాల--పేరాల ఉద్యమ స్ఫూర్తిని మనసులో నింపుకుని ఐక్యత, సమగ్రత, అభివృద్ధి దిశగా అడుగులు వేద్దాం.

## స్వప్రయోజనాలు మానండి!బాపట్ల అభివృద్ధి కి ఇక నైనా పోరాడండి : వైఎస్ఆర్‌సిపి నాయకులు

**బాపట్ల:( పెన్ పవర్ ),. ఆగస్టు14** బాపట్ల అభివృద్ధి ఏ ఒక్కరి బాధ్యత కాదు.. మన అందరి బాధ్యత. బాపట్ల అభివృద్ధి కోసం అందరి గొంతు ఒక్కటై ఉండాలి" అని నాలుగు రోజుల క్రితం మాజీ డిప్యూటీ స్పీకర్, బాపట్ల జిల్లా సాధకుడు, మెడికల్ కాలేజీ సాధకుడు కోన రఘుపతి పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వ హయాంలో బాపట్ల ప్రాంతంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుతం కొనసాగుతున్న పరిస్థితులపై వైఎస్ఆర్‌సిపి నాయకులు బాపట్లఎమెల్యే నరేంద్ర వర్మకి పలు ప్రశ్నలు సంధించారు.

**కరోనా సమయంలోనూ బాపట్ల అభివృద్ధి ఆగలేదు :** 2019--2024 మధ్య రెండు దఫాలుగా కరోనా మహమ్మారి కారణంగా ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు స్తంభించినప్పటికీ, బాపట్లలో అభివృద్ధి మాత్రం ఆగలేదు. అది ఎవరి కృషి వల్ల జరిగిందో బాపట్ల ప్రజలకు తెలియదా? అది కోన రఘుపతి వల్లే సాధ్యమయ్యింది అని వారు అన్నారు.

**. బాపట్ల జిల్లాగా మారేందుకు పునాది :** బాపట్లను ప్రత్యేక జిల్లాగా సాధించుకునే ప్రక్రియతో పాటు, బాపట్ల పట్టణం మరియు గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు.

బాపట్ల పట్టణంలో జరిగిన అభివృద్ధి జగనన్న కాలనీలో రెండు ప్రధాన హైవే రోడ్లు దేవాలయాల పునర్నిర్మాణం కొత్త రోడ్ల నిర్మాణం అంబేద్కర్ మార్గం అభివృద్ధి
దుగ్గిరాల గోపాలకృష్ణయ్య మార్గం అభివృద్ధి పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

**గ్రామీణ ప్రాంతాల్లోనూ విస్తృత అభివృద్ధి**

గ్రామీణ ప్రాంతాల్లో:
గ్రామ సచివాలయాల నిర్మాణం
సీసీ రోడ్లు, ఇతర గ్రామీణ రహదారుల అభివృద్ధి
జల్ జీవన్ మిషన్ కింద పనులు
హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు




డిజిటల్ లైబ్రరీలు
వంటి అనేక కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు.

మెడికల్ కాలేజీతో పాటు అనేక రోడ్లు, బ్రిడ్జిలకు శాంక్షన్లు
బాపట్లకు మెడికల్ కాలేజీ సాధించడం మాత్రమే కాకుండా, బాపట్ల నియోజకవర్గంలోని అనేక రోడ్లు, వంతెనలకు నిధులు మరియు పరిపాలనా అనుమతులు తీసుకువచ్చింది కోన రఘుపతి .
అయితే ప్రస్తుతం ఆ పనుల పరిస్థితి ఏమిటో ప్రభుత్వం ప్రజలకు స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు.

**సూర్యలంక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక :** సూర్యలంకను కేవలం ఒక బీచ్‌గా కాకుండా అంతర్జాతీయ స్థాయి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఆనాడు రఘుపతి నాయకత్వంలో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. సూర్యలంక బ్రాండ్ ఇమేజ్‌ను పెంచి, స్పెక్టక్యులర్ సూర్యలంక పేరుతో అద్భుతమైన టూరిజం స్పాట్‌గా తీర్చిదిద్దేందుకు సుమారు రూ.98 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసిందీ ఎవరు, రఘుపతి కదా ? అయితే ఈరుజున పరిస్తితి ఏమిటి ? ప్రస్తుతం అక్కడ జరుగుతున్న నిర్మాణాల వల్ల సుందరమైన బీచ్ రూపం దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**బీచ్ అభివృద్ధికి అడ్డంకులు ఎవరు? :** బీచ్ అభివృద్ధికి తమ పార్టీకి చెందిన వారే అడ్డుపడుతున్నారని ఎమ్మెల్యే నిన్న ప్రెస్ తో స్వయంగా చెప్పాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని వారు అన్నారు. అభివృద్ధికి అడ్డంకులు ఉంటే వాటిని తొలగించి, బాపట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీచ్‌ను అభివృద్ధి చేయాలని కోరారు.

**గుంటూరు జిల్లా కలెక్టర్‌తో మినిట్స్ రికార్డు :** అప్పటి గుంటూరు జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ తో మినిట్స్ రికార్డు చేయిస్తూ బాపట్ల--సూర్యలంక ప్రాంతాన్ని సమగ్ర టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేసే ప్రణాళికను సిద్ధం చేశామని తెలిపారు.

**మరుప్రోలు వారి పాలెం :** పాండురంగాపురం--వాడరేవు /ఇతర ప్రాంతాలను కలుపుతూ రహదారి ప్రతిపాదనలు
వాడరేవు, పాండురంగాపురం తదితర ప్రాంతాలను కలుపుతూ ఇంటర్ కారిడార్ రోడ్‌ను ఎన్‌హెచ్ పరిధిలో అభివృద్ధి చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయించామని చెప్పారు. అలాగే సత్యనారాయణపురం, కప్పలవారి పాలెం ప్రాంతాల్లో బ్రిడ్జిల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు, శాంక్షన్లు కూడా తీసుకువచ్చామని తెలిపారు. అప్పట్లో ఎయిర్‌ఫోర్స్ గ్రూప్ కమాండర్ చౌదరి గారి ద్వారా ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదనకు సంబంధించిన సమాచారం అందడంతో, సూర్యలంక ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికలు కోన రఘుపతి రూపొందించారని గుర్తు చేశారు.
సుమారు 350 ఎకరాల భూమిని పరిగణనలోకి తీసుకుని, బాపట్లకు సూర్యాలంక - పాండురంగాపురం అనుసంధాన రహదారితో పాటు గోవా తరహాలో సూర్యలంకను ప్రముఖ టూరిజం పాయింట్‌గా అభివృద్ధి చేసే ఆలోచనతో ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదనకు రంగం సిద్ధం చేశారని తెలిపారు.

**ఇప్పుడు ఎయిర్‌పోర్ట్ చిన్నగంజాంకు ఎందుకు?**

"అప్పుడు బాపట్ల--సూర్యలంక ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్ కోసం రంగం సిద్ధం చేస్తే, ఇప్పు...

## రెండేళ్ల సుపరిపాలన పై పల్లెకోనలో కరపత్రాల పంపిణీ.



**భట్టిప్రోలు, పెన్ పవర్ (ఆగస్టు, 14) :** తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు సూచనల మేరకు శుక్రవారం భట్టిప్రోలు మండలం పల్లికోనలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లికోన గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రెండేళ్ల సుపరిపాలన అభివృద్ధి,సంక్షేమం కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో 206 బూత్ కన్వీనర్ రావూరి నవీన్, కో కన్వీనర్ పురమా నాగరాజు,యూనిట్ క్లస్టర్ కో కన్వీనర్ మండవ రామకోటేశ్వరరావు, మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,బోల్లెద్దు పాపారావు,చిక్కాల భాస్కర్ రావు, మల్లోలు నాంచారమ్మ,సేరు సుందయ్య,పురమా సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తిని చాటిన భార్గవి విద్యాసంస్థల విద్యార్థులు

**బాపట్ల:( పెన్ పవర్), ఆగస్టు14** బాపట్ల జిల్లాలోని కర్లపాలెం శ్రీ భార్గవి విద్యాసంస్థల అధినేత పేరాల వెంకట సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం కర్లపాలెం ఐలాండ్ సెంటర్‌లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భార్గవి విద్యాసంస్థల విద్యార్థులు200 మీటర్ల జాతీయ జెండాను చేతబూని ప్రధాన రహదారులపై ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో పాల్గొని దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకున్నారు. ర్యాలీ సందర్భంగా విద్యార్థులు చేసిన దేశభక్తి నినాదాలు, జాతీయ జెండాలతో కర్లపాలెం జాతీయ రహదారిపై తిరుగుతూ దేశభక్తి ఉప్పొంగేలా చేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మాజీ సైనిక సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను, దేశ స్వాతంత్ర్యం కోసం స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటాలను, వారి త్యాగాలను విద్యార్థులకు వివరించారు. దేశభక్తి, జాతీయ సమైక్యత దేశం పట్ల బాధ్యత వంటి విలువలను యువత అలవర్చుకోవాలని ఆయన సూచించారు. శ్రీ భార్గవి విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం విద్యార్థుల్లో దేశభక్తి భావాలను మరింత పెంపొందించేలా సాగింది. ర్యాలీలో విద్యార్థుల దేశభక్తి



నాయకుల వేషధారణలు పలువురు చూపర్లను ప్రత్యేకంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటేరియట్ కరస్పాండెంట్ పేరాల వెంకట సురేష్ ప్రిన్సిపాల్ పేరా లక్ష్మి, మందపాటి పరమానంద కుమార్ హవల్దార్ బోలగాని గోపి ఉపాధ్యాయ ని ఉపాధ్యాయులు సునీత, రిజ్వానా దివ్య,బేబీ,నాగమ్మ, పిఈటి రామాంజనేయరెడ్డి సాహితి సత్య శ్రీ,లక్ష్మీ ప్రసన్న,ప్రసన్న లక్ష్మి స్వప్న, నవీన్,చక్రవర్తి, వెంకటేశ్వర్లు, లత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షను రద్దు చేయాలి: చింతామోహన్




**గుంటూరు, పెన్ పవర్,ఆగస్టు 14:** దేశంలో ప్రతి సంవత్సరం నీట్ పరీక్షకు సంబంధించి పేపర్ లీకేజీ ఆరోపణలు వస్తున్నాయని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నీట్ పరీక్షను రద్దు చేయాలని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ డిమాండ్ చేశారు. శుక్రవారం గుంటూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పలు రాజకీయ, సామాజిక అంశాలపై మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో నీట్ పరీక్ష రద్దుకు సంబంధించి తీర్మానం చేయాలని, తమిళనాడు అసెంబ్లీ కూడా ఇదే అంశంపై తీర్మానం చేసిందని చింతామోహన్ పేర్కొన్నారు. దేశంలోని ప్రజలు మానసిక క్షోభకు గురవుతున్నారని, నిరుద్యోగులు ఆవేదనతో ఉన్నారని అన్నారు. నిరుపేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నాయని, వైద్య ఖర్చులు, విద్యుత్ బిల్లులు వంటి కనీస అవసరాలకూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. పేద కుటుంబాల నుంచి వచ్చిన రాజకీయ కుటుంబాలు వేల కోట్ల రూపాయల సంపద ఎలా కూడబెట్టాయో ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. వైఎస్ కుటుంబం, చంద్రబాబు కుటుంబాల పాలన వల్ల ఆంధ్రప్రదేశ్ అవినీతిమయంగా మారిందని చింతామోహన్ ఆరోపించారు. ప్రజలను అప్పుల్లోకి నెట్టి కొందరు సంపన్నులయ్యారని విమర్శించారు. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పాలనపై కూడా చింతామోహన్ ప్రశంసలు కురిపించారు. లారీల వద్ద అక్రమ వసూళ్లను అరికట్టడంతో పాటు పోలీస్ స్టేషన్లలో మామూళ్ల సంస్కృతిని నిలువరించేందుకు చర్యలు తీసుకున్నారని అన్నారు. భవన నిర్మాణాల విషయంలో చదరపు అడుగుకు నిర్ణీత మొత్తంలో వసూళ్లు చేసే విధానానికి అడ్డుకట్ట వేశారని పేర్కొన్నారు. తమిళనాడులో నీతివంతమైన పరిపాలన అందిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో కాపు సామాజికవర్గం జనాభా గణనీయంగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క కాపు నాయకుడు కూడా ముఖ్యమంత్రి కాలేకపోయారని చింతామోహన్ అన్నారు. కాపులంతా కాంగ్రెస్ పార్టీలోకి రావాలని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కాపు నాయకుడు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉంటుందని పిలుపునిచ్చారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రభావంలో ఉన్న పాలన కొనసాగుతున్నంతకాలం దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా లభించదని ఆయన ఆరోపించారు. ప్రాంతీయ పార్టీలను ఆశ్రయించకుండా దళిత క్రైస్తవులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించేందుకు కృషి చేస్తామని చింతామోహన్ తెలిపారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ప్రమాణశ్రీకార ఉత్సవం




**విజయవాడ, పెన్ పవర్, ఆగస్ట్, 14:** ఉక్కునగరం డి ఎ వి సెంటినరీ పబ్లిక్ స్కూల్ లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ప్రమాణశ్రీకార ఉత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యూత్ చైర్ పర్సన్, జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ డాక్టర్ మారుతి హరీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరడం వలన విద్యార్థులలో క్రమ శిక్షణ పెరుగుతుందనీ, శారీరకంగా దృఢంగా ఉంటారని, సమాజ సేవ పట్ల అవగాహన కలుగుతుందని, ప్రతి ఒక్కరూ కూడా రాష్ట్రపతి అవార్డు అందుకోవాలని ఆయన తెలిపారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుగంద కుమారి మాట్లాడుతూ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లో విద్యార్థులు చేరడం వాళ్ళ దేశ భక్తి భావం పెరుగుతుంది. స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ పొందిన వారికి పై చదువులలో మరియు ఉద్యోగాలలో అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రోవర్స్ కమిషనర్ సి హచ్ చిత్తరంజన్ దేశాయ్, స్కూల్ గైడ్ కెప్టెన్ పి. సుజాత తది తరులు పాల్గొన్నారు.

## ఆగష్టు 17 నుండి గుంటూరు నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ



**గుంటూరు, పెన్ పవర్, ఆగస్ట్, 14:** నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ ఆదేశాల మేరకు శుక్రవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో శానిటరీ ఇన్స్పెక్టర్లతో ప్రజారోగ్య విభాగ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై నిషేదం ఉన్నందున ఆగస్ట్ 17 ప్లాస్టిక్ నిషేధాన్ని పూర్తి స్తాయిలో అమలు చేయాలని, ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ప్లాస్టిక్ నిషేధాని గురించి నగరంలోని వ్యాపారస్తులకు తెలియచేయాలని, ఆగష్టు 17 నుండి ఎవరైనా సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడినట్లైతే వారికి అపరాధ రుసుము విధించాలన్నారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా ఖాళీ స్థలాలు, నీరు నిలిచే ప్రాంతాల్లో ఎంఎల్ఓ ఆయిల్, ఎబైట్ లను స్ప్రే చేయించాలని బయాలజిస్ట్ ని ఆదేశించారు. ముఖ్యంగా నగరంలోని ఖాళీ స్తలాల యజమానులను గుర్తించి, వారి స్తలాలను శుభ్రం చేయించుకోనేలా అవగాహన కలిగించాలన్నారు. నగరంలో మెరుగైన పారిశుధ్య పనులు చేపట్టడానికి పూర్తి స్థాయిలో వాహనాలు, కార్మికులను కేటాయించామన్నారు. నగరంలో డోర్ టు డోర్ చెత్త సేకరణ నూరు శాతం జరగాలని, సైడు కాలువలను ప్రతి రోజు శుభ్రం చేయించి, డ్రైన్లలో తొలగించిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలన్నారు. ముఖ్యంగా గార్బేజ్ పాయింట్లు లేకుండా చూడాలని, రోడ్ల పై గార్బేజ్ పాయింట్లు ఉన్నట్లయితే వెంటనే వాటిని తొలగించాలని యస్.ఐ లను ఆదేశించారు. పారిశుధ్యానికి సంబంధించి ప్రజల దగ్గర నుండి ఏమైనా పిర్యాదులు అందినట్లైతే, సదరు పిర్యాదులను వెంటనే పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల హాజరు తప్పనిసరిగా ఎఫ్ఆర్ఎస్ ద్వారానే తీసుకోవాలని, దాని ప్రకారమే జీతాలు చేస్తారన్నారు. బల్క్ వేస్ట్ జనరేటర్స్ ని గుర్తించి, వివరాలను ఆన్ లైన్ చేయాలన్నారు. డాగ్ ఫీడింగ్ జోన్లపై ప్రజలకు అవగాహన కల్గించి, వాటికి ఆహారం అందించే వారు డాగ్ ఫీడింగ్ జోన్లలోనే కుక్కలకు ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో ప్రధాన రహదారుల్లో ప్రజలు వారి ఆవులను యధేచ్చగా వదిలేస్తున్నారని, వాటి వలన నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎక్కువౌతున్నాయని, వాటిని పట్టుకొని నగర పాలక సంస్థ బందెల దొడ్డికి తరలించాలన్నారు. సమావేశంలో ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, బయాలజిస్ట్ శేషయ్య, వెటర్నరీ డాక్టర్లు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## 14 అదనపు తరగతి గదుల నిర్మాణాలు ప్రారంభానికి సిద్ధం

పరిశీలించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు




**నరసరావుపేట, పెన్ పవర్ ఆగస్టు 14:** పట్టణంలోని మున్సిపల్ బాయ్స్ హైస్కూల్, మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్, కందుకూరి వీరేశలింగం ప్రాథమిక పాఠశాలల్లో సమగ్ర శిక్షా అభియాన్ నిధులతో చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణాలను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శుక్రవారం పరిశీలించారు. ఈ మూడు పాఠశాలల్లో మొత్తం రూ. 42.80 లక్షల వ్యయంతో 14 అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు చేపట్టారు. ఇందులో మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్లో 7, మున్సిపల్ బాయ్స్ హైస్కూల్లో 4, కందుకూరి వీరేశలింగం ప్రాథమిక పాఠశాలలో 3 తరగతి గదులు నిర్మిస్తున్నారు. నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అరవింద బాబు అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అదనపు తరగతి గదులను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా వేగవంతంగా చేపడుతోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా విద్యార్థులకు మరింత సౌకర్యవంతమైన విద్యా వాతావరణం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నరసరావుపేట నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మాబు, ఉమ్మడి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ బలం: డాక్టర్ దాసరి చంద్రశేఖర్




**బాపట్ల, పెన్ పవర్, ఆగస్టు 14:** బాపట్లలోని ముత్తాయిపాలెం ఎంపీపీ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ జాతీయ జెండాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. "దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులే" అని మహాకవి గురజాడ అప్పారావు చెప్పిన మాటలను గుర్తుచేస్తూ, భారతీయులందరూ దేశ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. విభిన్న మతాలు, కులాలు, భాషలు ఉన్నప్పటికీ మనమంతా భారతీయులమనే భావనతో భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ ఐకమత్యంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. అనంతరం 'భారత్ మాతాకీ జై' అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తాయిపాలెం ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురజాల శ్రీనివాసరావు, పాఠశాల యాజమాన్యం, మాజీ సైనికులు చార్లెస్, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మళ్లీ మాకే ఓటు వేస్తామంటున్నారు : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు, పెన్ పవర్, ఆగస్ట్, 14:** నియోజకవర్గంలోని 28వ డివిజన్ సీతమ్మ కాలనీలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో "ఇంటింటికి కూటమి ప్రభుత్వం--సంక్షేమ విజయాలు" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. మేము ఇప్పుడు ఓట్లు అడిగే పరిస్థితిలో లేం.. ప్రజలే స్వచ్ఛందంగా మళ్లీ మీకే ఓటు వేస్తామని చెబుతున్నారు. ఇది కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనం" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 28వ డివిజన్‌లో గత రెండేళ్లలో రూ. 10 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టామని, యూపీహెచ్‌సీ నిర్మాణానికి రూ. కోటికి పైగా నిధులు కేటాయించామని తెలిపారు. మొత్తంగా రూ. 11--12 కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. రోడ్లు, డ్రైన్లు, మంచినీరు, విద్యుత్, సంక్షేమ పథకాలు, 'తల్లికి వందనం' తదితర అంశాలపై ప్రజలు తెలిపిన సమస్యలను అధికారులతో సమన్వయం చేసి పరిష్కరిస్తున్నామని చెప్పారు. శ్యామలానగర్ గేటు వద్ద రైల్వే ట్రాక్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సహకారంతో చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆకస్మిక తనిఖీ



**నరసరావుపేట, పెన్ పవర్ ఆగస్టు 14:** నరసరావుపేట పట్టణంలోని పల్నాడు బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు. క్యాంటీన్‌లో భోజనం తయారీ విధానం, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత తదితర అంశాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అన్న క్యాంటీన్ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించడమే లక్ష్యంగా ఈ ఆకస్మిక తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలకు అందించే ఆహారంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, అన్న క్యాంటీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియకు ప్రతి ఓటరు సహకరించాలి

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట, పెన్ పవర్ ఆగస్టు 14:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఎన్నికల అధికారులు జారీ చేసే హియరింగ్ నోటీసులకు ప్రతి ఓటరు తప్పనిసరిగా స్పందించి, అవసరమైన సవరణలు చేసుకోవాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సూచించారు. శుక్రవారం ఆయన నరసరావుపేట మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్లి మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తనను కలిసి తన ఓటరు ధ్రువీకరణ ఫారాన్ని సమర్పించారు. తన ఓటరు కార్డులో తండ్రి పేరు విషయంలో ఉన్న చిన్నపాటి పొరపాటును సరిచేసుకునేందుకు అధికారులు జారీ చేసిన హియరింగ్ నోటీసు మేరకు స్వయంగా కార్యాలయానికి హాజరై సవరణ ప్రక్రియను పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ఒక సాధారణ ఓటరుగా ఎన్నికల నిబంధనలను పాటిస్తూ మున్సిపల్ కార్యాలయానికి వచ్చి తన ఓటరు వివరాల్లో సవరణ చేయించుకున్నానని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం హియరింగ్ నోటీసు అందిన ఓటరు స్వయంగా అధికారుల ఎదుట హాజరై అవసరమైన సవరణలు చేయించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎమ్మెల్యే అయినా, ఎంపీ అయినా ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పేర్కొన్నారు. హియరింగ్ నోటీసులు అందిన ప్రతి ఓటరు నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులను సంప్రదించి తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా, సక్రమంగా పూర్తయ్యేందుకు ప్రజలందరూ ఎన్నికల అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కోరారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డిప్యూటీ ఎంపీడీవో




**పెడన, పెన్ పవర్,ఆగస్టు 14 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పెడన మండలం చోడవరం, ఎస్విపల్లి,, నడుపూరు, కుదూరు గ్రామాలతోపాటు పలు గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను డిప్యూటీ ఎంపీడీవో హేమ ప్రకాష్ శుక్రవారం పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను ఆయన క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఎన్నికల సమయంలో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు చేపట్టే ఉద్దేశంతో పోలింగ్ కేంద్రాల పరిస్థితిని సమీక్షించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన సౌకర్యాలపై ప్రధానంగా దృష్టి సారించారు. తాగునీటి వసతి, విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు, గదుల పరిస్థితి, గాలి వెలుతురు, పోలింగ్ సిబ్బంది కూర్చునేందుకు అవసరమైన ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రానికి ఓటర్లు సులభంగా చేరుకునే విధంగా మార్గం, కేంద్రం పరిసరాల పరిశుభ్రత, అవసరమైన చోట్ల పారిశుద్ధ్య చర్యలపై కూడా దృష్టి పెట్టారు. వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో ఉన్న ఓటర్లు సులభంగా పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించి ఓటు హక్కును వినియోగించుకునేలా ర్యాంప్ తదితర సౌకర్యాలు ఉన్నాయా లేదా అనే అంశాన్ని కూడా పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిన అంశాలను గుర్తించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో ముందుగానే కేంద్రాలను పరిశీలించడం ద్వారా లోపాలను గుర్తించి, ఎన్నికల నాటికి వాటిని సరిచేసే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. చోడవరం గ్రామంలోని పోలింగ్ కేంద్రాల పరిశీలన సందర్భంగా అక్కడి పరిస్థితులను డిప్యూటీ ఎంపీడీవో హేమ ప్రకాష్ క్షుణ్ణంగా పరిశీలించారు. అవసరమైన చోట్ల సంబంధిత సిబ్బంది చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో పరిశుభ్రత, విద్యుత్, తాగునీరు వంటి ప్రాథమిక సదుపాయాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, సౌకర్యవంతంగా వినియోగించుకునే వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఎన్నికల సమయంలో పోలింగ్ సిబ్బందికి కూడా అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులు భావిస్తున్నారు. .స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల తనిఖీలకు ప్రాధాన్యత పెరిగింది. ఎన్నికల రోజున చివరి నిమిషంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు తనిఖీల ద్వారా అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులు చర్యలు చేపడుతున్నారు. డిప్యూటీ ఎంపీడీవో హేమ ప్రకాష్ చేపట్టిన తనిఖీలు కూడా ఇందులో భాగంగా జరిగాయి. పంచాయతీ కార్యదర్శి డి దుర్గా నీలిమ తదితరులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

## మువ్వన్నెల కాంతుల్లో గడియార స్తంభం

**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 14 :** చిలకలూరిపేట : భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణ నడిబొడ్డున ఉన్న గడియార స్తంభం మువ్వన్నెల కాంతులతో దేదీప్యమానంగా వెలిగిపోతోంది. స్థానిక పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఈ ప్రతిష్టాత్మక స్తంభాన్ని జాతీయ జెండా రంగులను ప్రతిబింబించేలా ప్రత్యేక విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులతో కూడిన ఈ ఆకర్షణీయమైన విద్యుత్ అలంకరణ పట్టణ వాసులకు కనువిందు చేయడమే కాకుండా, ప్రతి ఒక్కరిలో జాతీయ స్ఫూర్తిని, దేశభక్తిని ఉప్పొంగేలా చేస్తోంది. రాత్రి వేళల్లో త్రివర్ణ శోభతో మెరిసిపోతున్న ఈ అందమైన దృశ్యాన్ని తిలకించేందుకు, సెల్ఫీలు తీసుకునేందుకు పౌరులు ఆసక్తి కనబరుస్తున్నారు. మున్సిపాలిటీ అధికారులు తీసుకున్న ఈ ప్రత్యేక చొరవతో పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ పండుగ వాతావరణం ముందే సంతరించుకుంది.